**కథ**

# చిరంజీవులు

గోదారి మీద నుండి వచ్చే చల్లగాలి ఒళ్ళంతా నిమిరి వెడుతోంది. ఆ హాయిని మనసారా ఆస్వాదిస్తూ రావిచెట్టు చుట్టూ కట్టి ఉన్న అరుగు పైన కూర్చుని ఉన్నారో జంట. ఉండుండి గుడి గంటలు విన్పిస్తున్నాయి. గుడి ఆవరణలోని, ఆ చెట్టుకు పూజ చేసి చక్కెరను నైవేద్యంగా పెట్టినట్లున్నారెవరో.

ఆ పంచదారని మోసుకుంటూ అనంతరేఖాలుగా సాగిపోతున్న నల్ల చీమల బారువంక చూస్తూ ''ఇవి ఎంత కష్టజీవులో గదా'' అంది ప్రభావతి.

''ఆ... నీలాగే'' అన్నాడు వేరుశనగ పప్పు పొట్లాన్ని విప్పుతూ రమేష్.

''ప్రభా! మా ఇంట్లోవాళ్ళు చాలా తొందరపెడుతున్నారు. అమ్మ ఆరోగ్యం సంగతి తెలుసుగా. ఆవిడకు కోడలు ఎప్పుడెప్పుడు ఇంట్లో కాలు పెడుతుందాని ఆత్రంగా వుంది. నాకైతే అంతకు రెట్టింపు'' అన్నాడు రమేష్ ఆమె చేతిని, తన చేతిలోకి తీసుకోబోతూ.

ఎప్పటిలాగే మెత్తగా, తన చేతుల్ని లాక్కొంటూ చిరునవ్వు నవ్వింది ప్రభ.

''అమ్మా! ప్రభావతి, చేతుల్ని తాకినంత మాత్రానా నీ శీలం పోతుందా'' కినుకగా అన్నాడతను.

బదులుగా మరో చిరునవ్వు ఆమె పెదాల మీద విసిరింది.

తన్మయంగా ఆమె వంకే చూస్తూ, ''ప్రభా! నిజంగా నువ్వూ, నీ పద్ధతులూ ఎంత నచ్చుతాయో. నాతో ఏ మాత్రం వాదనలూ పెట్టుకోకుండానే నన్ను లిమిట్స్‌లో ఉంచుతావు. మనసుని హర్ట్ చేయకుండా చాకచక్యంగా అవతలివాళ్ళని నీ మాట వినేలా చేసుకొంటావు. రెండేళ్ళనుండి ఇలా ఇదుగో, అదుగో అంటున్నావ్'' కాస్త నిష్ఠూరం కలబోసి అన్నాడు.

''రమేష్! నాకూ, నీతో జీవితాన్ని ఎప్పుడెప్పుడు పంచుకోవాలా అనే వుంది. కానీ పరిస్థితులు అనుకూలించటం లేదే... నాన్నగారు బ్రతికున్న రోజుల్లోనే మన పెళ్లి జరిగుంటే ఎలా వుండేది. మన నిశ్చితార్థం కాగానే ఆయన హార్ట్ఎటాక్‌తో పోయారు. అన్నయ్య చదువు అర్ధాంతరంగా ఆగకూడదని నేను ఇంటి బాధ్యత వహించాను. అన్నయ్య ఆ బాధ్యత తీసుకొనేవరకూ నేను పెళ్లికెలా తొందర పడగలను చెప్పు. మగదిక్కు లేకుండా ఉన్న మమ్మల్ని కనిపెట్టుకొని అండగా నిలబడ్డావ్. నీ మనసు తెలిసీ నీ కోరికను మన్నించలేకపోతున్నందుకు నాకెంత బాధగా వుంటుందో తెలుసా'' కన్నీళ్ళతో సిన్సియర్‌గా చెబుతోన్న ప్రభను, అక్కున చేర్చుకొని ఓదార్చాలనిపించినా, ప్రభ సంగతి తెలిసి అలా చేయలేకపోయాడు రమేష్.

''అమ్మో! చీకట్లలుముకొంటున్నాయ్. అమ్మ నాకోసం కంగారుపడుతూ వుంటుంది. ఇక వెడతాను. ఆ... రమేష్ ఏమీ అనుకోనంటే ఒక చిన్న రిక్వెస్ట్'' కాస్త జంకుగా అంది ప్రభ.

''ఏంటి?'' చప్పున అడిగాడతను.

''మరేం లేదు. మన పెళ్ళయ్యేవరకూ ఇలా గుళ్ళో అయినా సరే కలుసుకోవడాలు, అవీ వద్దు. ఏదన్నా మాట్లాడాలంటే ఫోన్ చెయ్, చాలు. ఇరుగు పొరుగూ వాళ్ళకి మనసంగతి తెలుసుగానీ, తెలీనివాళ్ళు అపార్థం చేసుకొని, రకరకాలుగా మాట్లాడే అవకాశమెందుకియ్యాలీ అని''

'ప్చ్'...నిట్టూర్చాడు రమేష్.

''ఊ... కనీసం ఈ దర్శన భాగ్యం కూడా ఉండదన్నమాట. అయితే ఇక మీదట చంద్రుడి రాకకై ఎదురుచూసే కలువలా ఎదురుచూస్తూ ఉంటాను. నీకోసం కాదు, మీ అన్నయ్య చిరంజీవి కోసం'' అన్నాడు నీరసంగా.

ఆ మాటలకు కిసుక్కున నవ్వింది ప్రభావతి.

''నవ్వమ్మా, నవ్వు ప్రభావతి. నా బతుకిలా నవ్వులపాలయిపోయింది'' అన్నాడు మొహం ఎర్రగా చేసుకొంటూ రమేష్.

ఆ తర్వాత ఎవరిళ్ళకు వాళ్ళు దారితీశారు.

★★★

''చిరూ! మరో రెండు ట్యూషన్స్ చెప్పగలవా? మా నాన్నగారి ఫ్రెండ్ వాళ్ళబ్బాయిల కోసం ట్యూటర్‌ని వెదుకుతున్నారు. నేను నీ పేరు సజెస్ట్ చేశాను'' అన్నాడు సుధాకర్.

చిరంజీవి కళ్ళు మెరిసాయి.

''ఓ గంట ముందు లేస్తే సరి, ఎక్కడా వాళ్ళిళ్ళు'' అడిగాడు ఉత్సాహంగా.

''ఒరేయ్, నిన్ను చూస్తే జాలేస్తుందిరా. ఇప్పటికే ఇంత చలిలోనూ ఐదింటికే లేస్తావ్. నీ ఆరోగ్యం కూడా చూసుకోరా'' అన్నాడు అంతవరకూ వాళ్ళ మాటల్నే వింటూన్న మధు.

''నా ఆరోగ్యానికేంరా దివ్యంగా వుంది. పైవాడి దయ వుండాలేగానీ ఎన్నో, ఎన్నెన్నో చేయాలన్న తాపత్రయమూ వుంది'' అన్నాడు చిరంజీవి.

''ఒక్కోసారి నీ గురించి ఆలోచిస్తుంటే నామీద నాకే సిగ్గేస్తుంది. రోబోట్‌లా పనిచేస్తూనే వుంటావ్. ఇటు చదువు, అటు ట్యూషన్స్, కాలేజీ కల్చరల్ ప్రోగ్రామ్స్ ఇవిగాక సంఘసేవ- ఉఫ్-మేమేమో ఇలా టైమ్‌ని వేస్ట్ చేస్తూ గడుపుతాం. నిజంగా నిన్నుకన్న తల్లిదండ్రుల్ని మెచ్చుకోవాలి'' అన్నాడు మధు.

''నన్నేం చూశారు? మా చెల్లి ప్రభ ముందు నేనెంత? నాకంటే చిన్నదైనా నా చదువుకోసం ఉద్యోగమే కాక, రాత్రివరకూ కుట్లు, అల్లికలు చేస్తుంది. అమ్మ అరోగ్యం అంతంత మాత్రమే కావడం వల్ల ఇంటిపని, వంటపని తనదే. నా చదువుకోసం తన పెళ్లిని వాయిదా వేసింది. అదే నాకు చాలా బాధని కలిగిస్తూ వుంటుంది. నేను వెళ్లి మా ఇంకో తమ్ముడి, చెల్లెలి భారం తీసుకొంటేనే తన కంటూ ఓ జీవితం ఏర్పడుతుంది'' అన్నాడు భారంగా చిరంజీవి.

''ఓహ్ వెరీ సారీరా! నువ్వూ మీ చెల్లి జీవిత సమస్యల నెదుర్కోడానికి చేసే ప్రయత్నాలు చూస్తోంటే ఆశ్చర్యం వేస్తోంది. మేము ఎంత బేఫర్వాగా గడుపుతున్నామా అని''

''సరేలేరా! అందరికీ మాలాగే కష్టాలుండాలా? మీ నాన్నగార్కి బిజినెస్. ఉన్నది నువ్వొక్కడివే. అందుకే గారాబం చేస్తారు'' అన్నాడు చిరంజీవి.

''ఇంతకీ నేనొచ్చిన పనే మరిచా'' అంటూ మధువైపు తిరిగి ''రేపు మన కల్చరల్ ప్రోగ్రామ్‌కి వస్తున్నావుగా?'' అంటూ కన్నుగీటాడు సుధాకర్.

చూసీ చూడనట్లు తల తిప్పుకొన్నాడు చిరంజీవి.

ఇద్దరూ డబ్బున్నవారి పిల్లలు. జల్సాగా తిరుగుతారు. జీవితాన్ని మొత్తం 'ఎంజాయ్' చేయాలన్న కాంక్ష. అందుకే ఆ తిరుగుళ్ళు. వాళ్ళిలాంటి వాళ్ళయినా స్నేహానికి వారిచ్చే విలువ వల్ల వాళ్ళతో కలిసి ఉండగల్గుతున్నాడు చిరంజీవి. అతడి సాదర ఖర్చంతా ఇంచుమించు వాళ్ళే భరిస్తూ వుంటారు, రూమ్మేట్సుగా వున్న వాళ్ళు.

''నాకింత సాయం చేస్తున్న మిమ్మల్ని ఎప్పటికీ మంచిరిపోలేనురా'' అంటుంటాడు చిరంజీవి.

అయితే చిరంజీవే కాక అతడి కుటుంబమంతా మరిచిపోలేని సంఘటన జరగబోయేది, ఆశ

ణంలో ఏవరికీ తెలీదు.

★★★

''గుత్తొంకాయ కూరంటే ఇది, మా ప్రభ స్పెషలిస్ట్ ఇందులో. ఊ తినండిరా'' అంటూ సుధాకర్, మధుల పళ్ళెంలో ఆకూర వడ్డించాడు చిరంజీవి.

నాన్‌వెజ్ తప్ప వేరేది ముట్టే అలవాటు లేనివాళ్ళు, ప్రభ వాళ్ళేమనుకుంటారోనని స్త కూర కలుపుకుని నోట్లో పెట్టుకున్నారు. తే!

''వావ్, వంకాయ కూర ఇంత చిగా ఉంటుందా'' అని ఆశ్చర్యపోయారు.

ఆ పొగడ్తలకి ప్రభ సిగ్గుపడుతూ ''ఇ కాదన్నయ్యాలూ! మా గోదారి నీటితో కాసిన వంకాయలవడం వల్ల వాటికా రుచి'' అంది.

''భేష్, ఆ అన్నకు తగ్గ చెల్లివే. వాడూ అంతే. హాయిగా ఈ సెలవులకి ఊటీ వెళదాం అంటే వినకుండా నా నేల-నాగోదారి అంటూ మీ ఊరికి తీసుకొచ్చాడు.

మీకెంతయినా మీఊరే నచ్చుతుంది. కానీ మాకు చాలా నచ్చింది మీ ఇంటిని చూస్తోంటే ఎప్పుడో విన్నపాట, వేంటి 'పదిలంగా అల్లుకొన్న పొదరిల్లూ మాదీ' ర్కైనా పాడుతోంది. అది గుర్తొస్తోంది'' అన్నాడు ధు.

ఆ మాటలకంతా నవ్వేశారు.

''ఆహా! ఈ ఇల్లు ఎప్పుడూ ఇలా న ్వులతో విలసిల్లాలని ఆయనకెంత కోరికగా ఉండేదో'' అంటూ చనిపోయిన భర్తని తల్చుకొంటు కళ్ళ నీళ్ళు తుడుచుకొంది కామాక్షమ్మ.


''వెన్నెల్లో గోదారి అందం, అంటు వాడు వర్ణించి చెబితే ఏమో అనుకొన్నాం కానీ జీ తంలో మేం చేసిన మంచిపని ఇదొక్కటే. ఇక్కడి వచ్చి వెన్నెల్లోని గోదారి అందం- ఆ వెన్నెలని మ పించే, ఆప్యాయతలు కురిపించే చెల్లెమ్మలను, అమ్మనూ చూశాం'' అన్నాడు సుధాకర్ తన్మయత్వం.

''నన్ను మర్చిపోయావేంటన్నయ్యా ఈసారి సంక్రాంతి సెలవులకు రండి. అప్పుడయి ఊరు ఇంకా బావుంటుంది'' అన్నాడు సంజీవి.

''ఇంకానయం. ఇప్పుడైనా వీళ్ళు ర్జీలు పెట్టుకొని తీసుకొస్తే వచ్చా. ఇక వచ్చే ఫైనల్ ఎగ్జామ్స్ అయ్యాకే'' అన్నాడు చిరంజీవి జీవికి నచ్చజెపుతూ. రోజులు చకచకా ద పోతున్నాయి.

★★★

ట్రైన్ వేగంగా వెడుతోంది. అంతకంటే వేగంగా చలిస్తూ ఉన్నాయ్ ఆలోచనలు- ప్రభావతి, చిరంజీవులలో.



''అన్నయ్యా! నువ్ చేయబోయింది ఎంత పిచ్చి పనో నీకేమైనా తెలుసా. అంత చదువుకొని ఇంత మూర్ఖంగా ప్రవర్తిస్తావనుకోలేదు'' కన్నీళ్ళతో అంది ప్రభ.

''ప్రభా! నేనిక బతికి ఏం చేయను?'' వేదనగా అన్నాడు చిరంజీవి.

''అన్నయ్యా! నీమీద నాకు సంపూర్ణమైన నమ్మకం ఉంది. అంతకన్నా గొప్ప నమ్మకం మన అమ్మానాన్నల పెంపకం మీద ఉంది'' అంది ప్రభ.

ఆ మాటలకు ఒక్కసారి బావురుమన్నాడు చిరంజీవి.

''ప్రభా! మీరంతా నా మీద పెట్టుకున్న ఆశల్ని వమ్ము చేశాను. ఎన్నో ఆశలతో ఎదురుచూస్తోన్న మీకు ఎంతో ఆశాభంగం కల్గించాను. ఇలా ఎయిడ్స్‌తో క్షణక్షణం బతకడం కన్నా నరకం ఏముంది?''

''అన్నయ్యా ప్లీజ్ రిలాక్స్ అనవసరంగా బాధపడకు. నయం. ఈ కంపార్ట్‌మెంట్‌లో మన భాష రానివాళ్ళే ఉన్నారు. నీ విషయం ఇరుగు పొరుగులకి తెలిసి వాళ్ళు మనల్ని దోషులుగా వెలేసి చూడకుండా ఉండాలనేగా మనమీ హైదరాబాద్ ప్రయాణం పెట్టుకొన్నది. ఇక్కడ ఎవరి గొడవ వాడిదే. పక్కోడి విషయం పట్టించుకోరు. అదే మనకిప్పుడు ఎంతో మంచిది. మనం ఇక్కడ సెటిలయి నీ ట్రీట్‌మెంట్ మొదలెడదాం. ఈరోజుల్లో ఇదో క్రానిక్ డిసీజ్ అంతే. మన ప్రయత్నాలు మనం చేద్దాం'' ధైర్యం చెబుతూ అంది ప్రభ.

''మన సమస్యలను ఓ ఛాలెంజ్‌గా తీసుకొని నన్నూ ఉత్తేజపరుస్తున్న నిన్ను చూసి గర్వపడాలో, దేవుడు ఎలాంటి సమస్యలను సృష్టిస్తూ అవి మన నెత్తిన రుద్దుతున్నందుకు బాధపడాలో అర్థం

**వాలి హిరణ్మయీదేవి**

కావటం లేదు'' భారంగా అన్నాడు చిరంజీవి.

ఎగ్జామ్స్ కాగానే తమ ఊరికి వచ్చేసి చిరంజీవిని తరచూ జ్వరం పట్టి పీడిస్తూండటంతో తెలిసిన డ్యాక్టర్‌తో క్షుణ్ణంగా పరీక్షలు చేయించింది ప్రభావతి. రిపోర్ట్స్ ద్వారా చిరంజీవికి ఎయిడ్స్ సోకిందని తెలీగానే, వారందరికి ప్రపంచం తలక్రిందులైనట్లు తోచింది.

తనొచ్చి ఏదో ఉద్ధరిస్తాడని ఎదురుచూసే సభ్యుల మొహం చూడలేక చిరంజీవి ఆత్మహత్యా ప్రయత్నం చేయటం-వేయికళ్ళతో కనిపెట్టుకొని ఉన్న ప్రభ దాన్ని విఫలం చేయటం-చిరంజీవితంలో జరిగిన అనూహ్య సంఘటనలు.

ఊళ్ళోవాళ్ళకు ఈ విషయం తెలిస్తే ఎంత హంగామా చేస్తారో తెలిసి, ఉద్యోగ ప్రయత్నాలు చేస్తూ, హైదరాబాద్ నుండి ఇంటర్వ్యూ లెటర్ రాగానే తనతోపాటు చిరంజీవిని తీసుకొని బయలుదేరింది ప్రభ. రమేష్‌కి తన కోసం ఇక ఎదురు చూడొద్దని, పరిస్థితులలా ముంచుకొచ్చాయని, వేరే ఇంకో అమ్మాయిని చూసి పెళ్ళి చేసుకోమని చెప్పేసింది. ఈ నిర్ణయాలన్నీ తీసుకోవటంలో ఆమె మనసెంత నలిబిలి అయిందో ఆ పైవాడికి మాత్రమే తెలుసు.

''ప్రభా! ఆ రిపోర్ట్స్ ఒకవేళ తారుమారు పడ్డాయేమో నన్పిస్తుంది. ఒక్కోసారి ఎందుకంటే నేను నిజంగా ఎలాంటి తప్పూ చేయలేదమ్మా''

''నిజమే అయి ఉండొచ్చు. సంద మాకందరికి ఆమాత్రం నమ్మకం ఉంది. అనుమానమల్లా..వద్దులే నువ్ బాధపడతావేమో'' అంటూ ఆపేసింది ప్రభ.

''ఏంటి?'' ఆత్రంగా అడిగాడు చిరంజీవి.

''నువ్ మీ రూమ్మేట్స్ వాడిన బ్లేడ్స్ అవీ వాడేవాడినన్నావ్..వాళ్ళలో ఎవరికైనా ఆ జబ్బు అంటుకొని ఉండాలి. లేదూ నువ్ నాలుగైదుసార్లు బ్లడ్ డొనేట్ చేశావుగా..సిరెంజి మార్చకపోవటం వల్ల అలా అయినా అంటుకొని ఉండాలి..'' అంది సాలోచనగా.

ఎదుటనున్న ఓ వయసు మళ్ళిన వ్యక్తి వీరి మాటలను వింటూ ప్రభవైపే చూడసాగాడు. కానీ అవేవీ పట్టించుకునే పరిస్థితిలో లేరు ప్రభా-చిరంజీవులు. భవిష్యత్తు భూతంలా తన విశ్వరూపం చూపిస్తూ భయపెడుతోంది మరి.

★ ★ ★

''అన్నయ్యా, అన్నయ్యా!'' ఆనందంగా అరుస్తూ లోపలికి వచ్చింది ప్రభ. ఆమె మనసు ఉద్వేగంతో నిండిపోయింది. ఆమెకు మంచినీళ్ళు అందించి ''ఇవి తాగి..స్థిమిత పడి..విషయం వివరించు'' అన్నాడు చిరంజీవి.

ఆపనే చేసింది ప్రభ.

''అన్నయ్యా! నాకు పి.ఎ. పోస్ట్ దొరికింది. మొన్న వెళ్ళలా? ఆ ఇంటర్వ్యూది..ఇదుగో అపాయింట్‌మెంట్ లెటర్. మంచి పేమెంట్. ఎన్నో మంచి సౌకర్యాలు. నా కళ్ళని నేనింకా నమ్మలేకపోతున్నాను. భగవంతుడు మన మొర ఆలకించి మొట్టమొదటే ఇంత మంచి ఉద్యోగాన్ని ప్రసాదించాడు. అసలు నే వెళ్ళింది స్టెనోపోస్ట్‌కి. ఆ పోస్ట్ భర్తీ అయిపోయినా, ఈ పి.ఎ.పోస్ట్ కొత్తగా క్రియేట్ చేసి మరీ ఇచ్చారుట. తెలుసా'' అంది ప్రభ.

మనస్ఫూర్తిగా ఆనందించాడు చిరంజీవి. ప్రయాణం కోసం ఇతర ఖర్చుల కోసం తన గొలుసు, గాజులు అమ్మేసి బోసిగా ఉన్న ప్రభను చూసినప్పుడల్లా అతనికెంతో బాధగా ఉంటోంది. అందుకే అతడూ ఉద్యోగ ప్రయత్నాలు మొదలెట్టాడు. జాబ్‌లో చేరం

## భయమెందుకో?

**ఇండస్ట్రీలో ఇప్పుడు ఎవర్ని కదిపినా బిపాషా బసు గురించే. బాలీవుడ్‌లోని హీరోలందరూ ఈమెతో నటించడానికి ఉత్సాహపడుతున్నారండోయ్!**

**'మోడలింగ్ తప్ప మరేం రాని నాకు కొత్తలో షూటింగ్ అనగానే ఏడుపొచ్చేది. అంతా కొత్త. అవుట్ డోర్‌లో ఒక్కదాన్నే లోన్లీగా కూచునేదాన్ని. ఇప్పుడు కాస్త మారిపోయాను. అక్షయ్, బాబీ డియోల్‌తో నటించాలని కోరికగా వుంది నాకు' అంటూ చెప్పింది బిపాషా బసు.**



తున్నప్పుడు - కొత్తగా పోస్ట్ క్రియేట్ చేసి ఇచ్చారని విని ఉన్నందున కొంచెం మనసులో భయపడింది ప్రభ-బాస్ ఎలాంటివాడు అయి ఉంటాడోనని. కానీ బాస్ ప్లేస్‌లో ఉన్న అరవై ఏళ్ళ వృద్ధుడిని చూస్తూ 'అనుపమ్‌ఖేర్‌లా' ఉన్నాడు ఈయన అనుకొంటూ రిలాక్స్ అయింది. ఇతన్నింతకు ముందెక్కడో చూసినట్లనిపిస్తోంది అనుకొంది.

రోజులు పరుగులు పెడుతున్నాయి.

బాస్ తన మీద చూపించే వాత్సల్యం, రోజురోజుకి ఎక్కువవడం ఏంటో ఎంత ఆలోచించినా అంతుబట్టలేదు. ఎంతో సూక్ష్మగ్రాహిగా పేరుబడ్డ ప్రభకి.

తన పనేంటో తను శ్రద్ధగా చేయటం, ఇతరుల వ్యవహారాల్లో ఏమాత్రం తల దూర్చకపోవటం, చిరునవ్వుతో ఎవరినీ నొప్పింపక తన పాటికి తనుండే ప్రభావతంటే స్టాఫందరిలోనూ అభిమానం ఏర్పడింది. బాస్ సత్యజిత్‌రాయ్, తనకు ఈఆర్నెల్లలో రెండు ప్రమోషన్స్ ఇవ్వడం ఆశ్చర్యాన్ని కల్గించింది. ప్రభావతి పనిని గమనించిన స్టాఫ్ గూడా దాన్నో పెద్ద విషయంలా తీసుకోలేదు. ప్రభకైతే ఎంతో హాయిగా ఉంది. మొత్తం కుటుంబాన్ని హైదరాబాద్‌కి తీసుకొచ్చేసింది. పెద్దచెల్లెలి వివాహం చేసింది. తమ్ముడు సంజీవిని మెడిసిన్‌లో చేర్పించింది. ఆర్థికంగా చాలా ఇంప్రూవ్ అయ్యారు ఇద్దరూ సంపాదించటం వల్ల. చిరంజీవే అంటుంటాడు ''మన ఇల్లు ఇలా కళ కళ లాడ్డానికి నువ్వే కారణం. నేను సంపాదిస్తున్నదంతా నామందులకే అయిపోతోంది'' అంటూ. ''అలా అనకు. అలా మందులు వాడటం వల్లే నీలో మార్పు కన్పిస్తుంది. మునుపటి కన్నా ఆరోగ్యంగా ఉన్నావ్'' అంటుంది ప్రభ.

కామాక్షమ్మకి ప్రభ పెళ్ళి కాకపోవటమే చింతగా ఉంటుంది. అంతకుమించి ఏ బాధలూ లేవు. ఎన్నో ఏళ్ళుగా ఆర్థిక బాధలతో అలసిసొలసిన ఆమె నిజంగా సేదదీరుతున్నదీ వృద్ధాప్యంలోనే.

★ ★ ★

''ఈరోజు నువ్వు నాతో ఓ చోటుకి రావాల్సి ఉంది'' అన్నాడు ప్రభని చూస్తూనే సత్యజిత్‌రాయ్.

''ఓ.కే. సర్'' అంది ప్రభ- ఏ

మాత్రం తడబాటు లేకుండా. ఆమె వంక అభినందన పూర్వకంగా చూశాడతను. తనమీద ఎంత నమ్మకముంటే అంత వెంటనే 'సరే' అంటుందని.

వాళ్ళిద్దరూ ఎక్కిన కారు, కొన్ని మైళ్ళు ప్రయాణించి 'ప్రశాంత్ మందిర్' అన్న బిల్డింగ్ ముందు ఆగింది. అతడి వెనుకే దిగి, ఆ పరిసరాలను పరిశీలిస్తూ అతడి ననుసరించింది ప్రభ.

''ప్రభా! ఇది కేవలం ఎయిడ్స్ రోగగ్రస్థుల గురించి ప్రత్యేకంగా కట్టించింది. వారు తమ చివరి రోజుల్ని ఇక్కడ ప్రశాంతంగా గడపడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశాను. ఎందుకంటే లోకుల సూటి పోటి మాటల్ని తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకొని గడువుకి ముందే జీవితాల్ని ముగిస్తుకొంటూన్న అభాగ్యులను చూసి.

ఇందులో చేరేవారెలాంటి రుసుము చెల్లించక్కర్లేదు. వయసులో ఉండి సంపాదించే స్థితిలో ఉన్న వారూ ఉన్నారు. వారిని వారి ఫామిలీ మెంబర్స్ 'వెలి' వేశారు. అలాంటి వారి కోసం కూడా. వాళ్ళు ఎవరి పనులు వాళ్ళు చేసుకొంటూ సాయంత్రానికి గూటికి చేరే పక్షుల్లా ఇక్కడికి వస్తారు. ఇంచుమించు వీరంతా పేయింగ్‌గెస్ట్‌ల్లాంటి వారు. ఏ ఉద్యోగం చదువూ లేని వాళ్ళు, వాళ్ళకొచ్చే వృత్తి పనులు చేస్తున్నారు. కొందరు ఇక్కడే మన పొలాల్లో, కోళ్ళఫామ్‌లో పని చేస్తున్నారు. అంతా ఒకే కుటుంబంలా ఉంటున్నా-కొందరిలో ఇంకా బెరుకుతనం పోవటం లేదు. వీళ్ళందరికీ ధైర్యం చెబుతూ, స్వాంతన కల్గించే వాళ్ళు కావాలి. అంతే గాదు ఎయిడ్స్ పట్ల ప్రజల్లో పాతుకుపోయిన అపోహలను తొలగించి ఎయిడ్స్‌ని గూడా నివారించే పద్ధతులూ..మంచి మందులూ ఉన్నాయని ప్రజలకు నచ్చజెప్పేవాళ్ళు కావాలి. ఎయిడ్స్ అన్నది 'ముదిరిన జబ్బు' లాంటిదని ప్రాణాంతకం కాదని ప్రజల్లో అందరికీ తెలిసేలా చెప్పగలిగేవారు కావాలి. అందుకు మీ అన్నయ్య చిరంజీవి, నువ్వూ బాగా సరిపోతారని నా నమ్మకం. అందుకే నిన్నిక్కడకు తీసుకొచ్చింది''

విప్పారిన నేత్రాలతో ఆశ్చర్యంగా చూసింది ప్రభావతి. తన అన్న చిరంజీవి సంగతి ఈయనకెలా తెలిసిందా అని.

అది గమనించిన సత్యజిత్ రాయ్ వివరంగా చెప్పసాగాడు.

''మీరు మొదటిసారిగా హైదరాబాద్‌కి వచ్చేటప్పుడు మీరెక్కిన బోగీలోనే నేనూ ఉన్నాను. తెలుగు మాట్లాడలేకపోయినా అర్థం చేసుకోగలిగే నాకు మీ సమస్యంతా అర్థం అయింది. ముఖ్యంగా నేను గమనించింది నీలో ఉన్న 'విచక్షణ'. అది నాలో లేకపోయిందేనని నేనెప్పుడూ బాధపడ్తుంటాను.

ఆ తర్వాత నువ్వు ఇంటర్వ్యూకి వచ్చినప్పుడు, చూశాను. నీ అర్హతలను పరిశీలించాను. అందుకే లేని పోస్ట్ క్రియేట్ చేసి మరీ అప్పాయింట్ చేశాను''

ఈ సంభాషణంతా ఇంగ్లీష్‌లోనే జరుగుతోంది.

''మీరు నన్ను చాలా పొగిడేస్తున్నారు. ఇన్ని కంపెనీలను కనుసైగలతోనే నడిపించే మీలో లేని 'విచక్షణ' నాలో ఏముందని'' ఆశ్చర్యంగా అడిగింది ప్రభ.

''మీ అన్నయ్యకి ఎయిడ్స్ అనగానే నువ్ రకరకాలుగా- అన్ని కోణాల నుండి సహేతుకంగా ఆలోచించావ్. ముఖ్యంగా మీ అన్న 'తప్పు' చేయలేదు అన్న విషయాన్ని 'నొక్కి-నొక్కి' మరీ చెప్పావ్. రోగం ఎన్నిరకాలుగా వచ్చేదీ నువ్ చెప్పిన విషయాలను వినేవరకూ నాకు తెలీదు. తెలిసిందల్లా అక్రమ సంబంధాలు, విచ్చలవిడి శృంగారం వల్ల వస్తుందని మాత్రమే. అందుకే నా కొడుక్కి ఈ జబ్బే అంటుకొంటే 'నువ్వెలాంటి పాపిష్టి పని చేశావో'నని తూలనాడాను. వాడి సున్నితమైన మనసుని ముక్కలు ముక్కలు చేశాను. దాంతో వాడు సూసైడ్ చేసుకొన్నాడు. ఒక్కగానొక్క కొడుకుని చేజేతులా చంపుకొన్న తర్వాతే నా తప్పేంటో అర్థమైంది. దాన్ని సరిదిద్దుకోలేకపోయినా..నాలా మరెవరూ ప్రవర్తించకూడదని ఈ ప్రయత్నం మొదలెట్టాను. దానికి నీలాంటి మరెందరో అవసరం ఉంది'' అన్నాడు సత్యజిత్ రాయ్.

ఆ మాటలకు నిలువునా కదిలిపోయింది ప్రభ. చిరంజీవి తన జాబ్‌కి రిజైన్ చేసి ప్రశాంతమందిర్‌లో చేరాడు ప్రభతోపాటు. వాళ్ళకి మంచి పేమెంట్స్‌గాక, తన ఆస్తిలోనూ కొంత రాసిచ్చాడు సత్యజిత్‌రాయ్. అందరి నిర్విరామకృషితో ప్రశాంతమందిర్ బాగా పేరు తెచ్చుకొంది. ప్రశాంత మందిరంలో నియమితుడైన డాక్టర్ శేఖర్, క్రమంగా ప్రభ పట్ల ఆకర్షితుడయ్యాడు. ఆమె సేవాభావం అతనికెంతో నచ్చింది. దాంతో పెద్దల ఆమోదంతో వారిద్దరి పెళ్ళి జరిగింది.

ప్రభ ఇచ్చిన స్ఫూర్తి వల్లనైతేనేం, వాడే మందుల వల్లనైతేనేం ఐదేళ్ళు బతికే అవకాశమున్న చిరంజీవి మరో పదేళ్ళవరకూ జీవించగల్గాడు. ఆఖరి క్షణం వరకూ ఎయిడ్స్ నివారణ కార్యక్రమాల్లో పాలుపంచుకొన్నాడు.

★ ★ ★

తన ఒడిలో ఉన్న చిన్న చిరంజీవిని చూస్తూ ''అన్నయ్యా..నువ్ నిజంగా చిరంజీవివే'' అంటూ కొడుకుని లాలిస్తూ ఉంటుంది ప్రభ. నిజానికి ఆలోచిస్తే సమాజానికి నిస్వార్థంగా సేవ అందించే వారంతా చిరంజీవులేగా.

## కీర్తికి అపకీర్తి

**నేనేం ఐరెన్ లెగ్‌ని కాదు.**

- ★ ఒక సినిమా, రెండు సినిమాలు చేసి పోయే క్యారెక్టర్ని నాకొద్దు.
- ★ డైరెక్టర్స్ సరిగ్గా బిహేవ్ చేయకపోతే నేను నటించను.
- ★ నన్ను పెట్టి బేడా సర్దేసుకుని వెళ్లిపొమన్న వాళ్లకి నేనొకటే సమాధానం చెప్తా... కీర్తిరెడ్డి అంటే ఏంటో ప్రూవ్ చేసుకుంటానని.
- ★ ఇండస్ట్రీ అంతా కొత్తయినా నేను బాగానే నిలదొక్కుకున్నాను.
- ★ నా వెనక ఎందరు హీరోయిన్లు పుల్లలు పెడ్తున్నారో నాకు తెల్సు.

చూడు కీర్తీ! ఇవన్నీ తట్టుకునే శక్తి వున్న వాళ్లే రావాలమ్మాయ్ ఈ ఇండస్ట్రీలోకి.

